# ప్రజా సంక్షేమానికి సీఎం ప్రాధాన్యం

- అందరికీ ఆమోదయోగ్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- నియోజకవర్గంలో గులాబీ శ్రేణుల సంబురాలు

మంథని, అక్టోబర్ 15: ప్రజా సంక్షేమం కోసం పరితపించే మహా నేత సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో సంక్షేమ మానికి ప్రాధాన్యం ఇవ్వడంపై గులాబీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మంథని అంబేద్కర్‌చౌరస్తాలో సంబురా లు జరిపారు. పటాలకు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వంద శాతం అమలు చేసిందన్నారు. మరోసారి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఓటు ద్వారా ఆశీర్వదిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడంతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. పీఏసీఎస్ చైర్మ న్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, నాయకులు తగరం శంకర్‌లాల్, యాకుబ్, కుర్ర లింగయ్య, శ్రీపతి బానయ్య, చెన్నవేన సదానందం, గర్రెపల్లి సత్యనారాయణ, కార్యకర్తలున్నారు.

ముత్తారం అక్టోబర్ 15: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముతయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ లు శారద సదానందం, మేడగోని సతీష్, ఎంపీటీసీ రాగమల్ల పోసాని మధుకర్, యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీశ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఒడ్నాల రాజు, బేద సంపత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముత్తారం : సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్ సంబరాలు...**

కమాన్‌పూర్, అక్టోబర్ 15: బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రజా ఆమోద యోగ్యమైన ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పటాలకులు కాల్చారు. నాయకులు ఇనగంటి రామారావు, ఉప్పరి శ్రీనివాస్, రాచకొండ రవి, కృష్ణమూర్తి, కోలేటి చంద్రశేఖర్, మేకల సంపత్, మల్లేశ్, ఇంతియాజ్, నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, ఆకుల బాపు, స్వామి విజయ్, గుర్రం శంకర్, ఉపేందర్ రావు, నీల రాజయ్య, మల్లేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.

**సెంటినరీకాలనీలో సంబరాలు**

రామగిరి, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ సెంటినరీకాలనీలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నేతలు సంంబురాలు జరిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకెసి రవిందర్, టీబీజీకేఎస్ ఆర్జీ – 3 ఉపాధ్యక్షుడు గౌతం శంకయ్య, నాయకులు మ్యాదరవేన కుమార్, చిందం రమేశ్, బూర్గు రాజు, ఇసంపల్లి రమేష్, దామెర శ్రీనివాస్, దాసరి మల్లేశ్, మెడగోని రాజన్న తదితరులు పాల్గొన్నారు.



రామగిరి : నినాదాలు చేస్తున్న నాయకులు



మంథని : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



మంథని : మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘం నాయకులు



కమాన్‌పూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, అక్టోబర్ 15: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మున్నూరుకాపు సంఘం నాయకులు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో అనేక సంవత్సరాలు ఒకే కుటుంబం అధికారంలో ఉన్నా జరిగిన అభివృద్ధి మాత్రం ఏమీ లేదన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. పుట్ట మధూకర్‌కు మున్నూరు కాపు సంఘం మద్దతు తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్, మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవిపటేల్, మున్నూ రు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, జిల్లా అధ్యక్షుడు మల్కా రామస్వామి, నాయకులు పోపాల సుమన్, కొత్త శ్రీనివాస్, ఆకు ల కిరణ్, శ్రీపతి బానయ్య, పుట్ట ముకేష్, క్రాంతి, సురేష్, ప్రణీత్, బండారి అనిల్, రాజ్ కుమార్, చందు, తోటరాజు, బొడ్డు శేఖర్, సాగర్ల రాజు, పెరుక చందు, ఇమ్మడి మోహన్ పాల్గొన్నారు.

**పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

కమాన్‌పూర్, అక్టోబర్ 15:వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పార్టీ నాయకుడు ఇనగంటి రామారావు అన్నారు. మండలంలోని నాగారంలో ఆదివారం కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకవెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కలిగే ప్రయోజనాలు, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే కలిగే నష్టాల గురించి వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని పార్టీల చూపు.. బీఆర్ఎస్ వైపు

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్15: సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తుండడంతో అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌వైపు చూస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఐల రమేశ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని ఐదో వార్డుకు చెందిన విజ్జగిరి సంజీవ్, హనుమాన్ నగర్ యూత్ సభ్యులు తొర్రికొండ రాజు, కోయల్ కార్ నాగరాజు, తొర్రికొండ రాకేశ్ తదితరులు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే దాసరి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాం లోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గుర్రం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యవర్గం

ముత్తారం, అక్టోబర్ 15 :మండలంలోని లక్కారంలో ము న్నూరు కాపు సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల రాజు, ఉపాధ్యాక్షునిగా బర్ల శ్రీనివాస్, కోశాధికారిగా పసునూటి లింగ య్య, సహాయ కార్యదర్శిగా ఓద్ది భూలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ బుచ్చయ్య, కార్యదర్శిగా బర్ల రాజేందర్, సభ్యులుగా పసునూటి శ్రీనివాస్,బర్ల సదానందంను ఎన్నుకున్నారు. మంథ ని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ పాల్గొని నాయకులను సన్మానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం కాపు సంఘం నాయకులు శైలజను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, ఎంపీటీసీ ఒద్ది తిరుమల తిరుపతి ,కాపుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడికి మంత్రి పరామర్శ

ధర్మారం,అక్టోబర్15: హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ బొడ్డు నారాయణను మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించారు. నారాయణ గ్యాస్ట్రో ఎంటరాలజీ సమస్య కారణంగా చికిత్స కోసం కొన్ని రోజుల క్రితం చికిత్స నిమ్స్‌లో చేరారు. దీంతో సమాచారం తెలుసుకున్న మంత్రి ఈశ్వర్ దవాఖానకు వెళ్లి నారాయణను పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి సూచించారు.



బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి ఈశ్వర్

## నేడు ఎర్రగుంటపల్లిలో మంత్రి కొప్పుల పర్యటన

ధర్మారం,అక్టోబర్15: ఎర్రగుంటపల్లిలో సోమవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించనున్నారు. ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ తెలిపారు. మంత్రి కొప్పుల, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత పాల్గొంటారని వెల్లడించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

WANTED

★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310252-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194